


# తృణీకరించుట

**మూలవాక్యము:- లూకా 23:11** హేరోదు తన సైనికులతో కలిసి, ఆయనను తృణీకరించి అపహసించి, ఆయనకు ప్రశస్తమైన వస్త్రము తొడిగించి పిలాతు నొద్దకు మరల పంపెను.

**మార్కు 9:12** అందుకాయన ఏలీయా ముందుగా వచ్చి సమస్తమును చక్క పెట్టునను మాట నిజమే; అయినను మనుష్యకుమారుడు అనేక శ్రమలు పడి, తృణీకరింపబడవలెనని వ్రాయబడుట ఏమి?

**ముందుగా చెప్పబడిన ప్రవచనము:-**

**కీర్త 22:6** నేను నరుడను కాను నేను పురుగును నరుల చేత నిందింపబడిన వాడను ప్రజల చేత తృణీకరింపబడిన వాడను.

పై రెండు మూలవాక్యాలు యేసయ్య తృణీకరించబడ్డారని తెలియజేస్తున్నాయి. తృణీకరించడ్డాడు, అనగా అలక్ష్యము చేయబడ్డాడు, తుచ్ఛమైన వానిగా, హేయమైన వానిగా చూడబడ్డాడు. నేటి దినాలలో దేవుని పిల్లలు కూడా యేసయ్యను అనేక సందర్భాలలో తృణీకరిస్తున్నారు.

**ఇంకా మనము వేటిని తృణీకరిస్తున్నామో వాక్యములో గమనిద్దాం:-**

1. **జ్యేష్ఠత్వమును తృణీకరించుట:- ఆది 25:34** యాకోబును ఆహారమును చిక్కుడుకాయల వంటకమును ఏశావు కిచ్చెను. అతడు తిని త్రాగి లేచిపోయెను.అట్లు ఏశావు తన జ్యేష్ఠత్వమును తృణీకరించెను.
2. **దేశమును తృణీకరించుట:- సంఖ్యా 14:31** అయితే వారు కొల్లపోవురని మీరు చెప్పిన మీ పిల్లలను నేను ఆ దేశము లోపలికి రప్పించెదను; మీరు తృణీకరించిన దేశమును వారు స్వతంత్రించుకొనెదరు.
3. **కాలమును తృణీకరించుట:- జెక 4:10** కార్యములు అల్పములైయున్న కాలమును తృణీకరించిన వాడెవడు? లోకమంతటను సంచారము చేయు యెహోవా యొక్క యేడు నేత్రములు జెరుబ్బాబెలు చేతిలో గుండు నూలుండుట చూచి సంతోషించును.
4. **బీద వాని జ్ఞానము తృణీకరించుట:- ప్రసంగి 9:16** కాగా నేనిట్లనుకొంటిని - బలము కంటె జ్ఞానము శ్రేష్ఠమే గాని బీద వారి జ్ఞానము తృణీకరింపబడును, వారి మాటలు ఎవరును లక్ష్యము చేయరు.
5. **గద్దింపును తృణీకరించుట:- సామె 1:30** నా ఆలోచన విననొల్లకపోయిరి. నా గద్దింపును వారు కేవలము తృణీకరించిరి.

**సామె 5:12** అయ్యో, ఉపదేశము నేనెట్లు త్రోసివేసితిని? నా హృదయము గద్దింపు నెట్లు తృణీకరించెను?

6. **విశ్వాసులైన యజమానులను తృణీకరించుట:- 1తిమో 6:2** విశ్వాసులైన యజమానులు గల దాసులు తమ యజమానులు సహోదరులని వారిని తృణీకరింపక, తమ సేవాఫలము పొందు వారు విశ్వాసులును ప్రియులునైయున్నారని మరి యెక్కువగా వారికి సేవ చేయవలెను; ఈ సంగతులు బోధించుచు వారిని హెచ్చరించుము.

7. **దేవుని అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుట:- రోమా 2:4** లేదా, దేవుని అనుగ్రహము మారు మనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదా?

8. **దేవుని మాటను తృణీకరించుట:-2సమూ 12:9** నీవు యెహోవా మాటను తృణీకరించి ఆయన దృష్టికి చెడుతనము చేసితివేమి? హిత్తీయుడగు ఊరియానుకత్తి చేత చంపించి అతని భార్యను నీకు భార్యయగునట్లుగా నీవు పట్టుకొని యున్నావు; అమ్మోనీయుల చేతనీవతని చంపించితివిగదా?

9. **దేవుని విధులను తృణీకరించుట:- యెహె 20:13,15** అయితే అరణ్యమందు ఇశ్రాయేలీయులు నా మీద తిరుగుబాటు చేసి నా కట్టడల ననుసరింపక, తాము అనుసరించి బ్రదుకవలెనని నేనిచ్చిన విధులను తృణీకరించి, నేను నియమించిన విశ్రాంతి దినములను అపవిత్రపరచగా, అరణ్యమందు నా రౌద్రాన్ని వారి మీద కుమ్మరించి వారిని నిర్మూలము చేయుదునను కొంటిని. అయితే నేను వారిని రప్పింపగా ఏ అన్యజనులు చూచిరో యే అన్యజనులలో నుండి నేను వారిని రప్పించితినో వారి యెదుట నా నామమునకు దూషణ కలుగకుండునట్లు నేననుకొనిన ప్రకారము చేయక మానితిని.

10. **దేవుని రక్షణ శైలమును తృణీకరించుట:-ద్వితి 32:15:** యెషూరూను క్రొవ్వినవాడై కాలు జాడించెను. నీవు క్రొవ్వి బలిసి మందుడవైతివి. వాడు తన్ను పుట్టించిన దేవుని విడిచెను. తన రక్షణ శైలమును తృణీకరించెను.

11. **దేవుని తృణీకరించుట:- ద్వితి 31:20:** నేను వారి పితరులతో ప్రమాణము చేసినట్లు, పాలు తేనెలు ప్రవహించు దేశమున వారిని ప్రవేశపెట్టిన తరువాత, వారు తిని త్రాగి తృప్తి పొంది క్రొవ్విన వారై అన్యదేవతల తట్టు తిరిగి వాటిని పూజించి నన్ను తృణీకరించి నా నిబంధనను మీరుదురు.

12. **ఇశ్రాయేలీయులను తృణీకరించబడిన వారు:- యెహె 16:56** నీ చుట్టు ఉండి నిన్ను తృణీకరించిన ఫిలిష్తీయుల కుమార్తెలను సిరియా కుమార్తెలును నిన్ను అవమానపరచగా

13. **ఇది నీవు తృణీకరించిన జనము కాదా:- న్యాయా 9:38** జెబులు అతనితో ఆహాహా మనము అతని సేవింపవలసినందుకు అబీమెలెకు ఎవడనిన నీ మాట యేమాయెను? ఇది నీవు తృణీకరించిన జనము కాదా? పోయి వారితో యుద్ధము చేయుడనగా

**హెచ్చరిక:-**

1. **సంఘములో చేయుచున్న పొరపాటు:-** **1కొరింథీ 6:4** కాబట్టి యీ జీవన సంబంధమైన వ్యాజ్యెములు మీకు కలిగిన యెడల వాటిని తీర్చుటకు సంఘములో తృణీకరింపబడిన వారిని కూర్చుండబెట్టుదురా?
2. **కుటిల చిత్తుడు తృణీకరింపబడుట:-** **సామె 12:8** ఒక్కొక్క మనుష్యుడు తన వివేకము కొలది పొగడబడును కుటిల చిత్తుడు తృణీకరింపబడును.

**అపో.కా 4:11** ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే; ఆ రాయి మూలకు తల రాయి ఆయెను.

**ముగింపు:-**

**మనము వేటిని తృణీకరిస్తున్నామో వాక్యము స్పష్టముగా తెలియజేసింది. గనుక మనలను పరిశీలించుకుందాం. ఆయనకు మనము సంతోషంగా మన హృదయములోనికి, జీవితంలోనికి, గృహములోనికిచేర్చుకొనే వారముగా మనల్ని మనము మార్చుకుందాం. ఆ మార్చబడే కాలమే లెంటు, ఈ లెంటు కాలాన్ని సద్వినియోగపరచుకుందాం.**

అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్..